గౌరవనీయులైన న్యాయమూర్తి శ్రీ ఎల్. నరసింహా రెడ్డి

సి.యం.ఏ.నెంబరు.567,572 మరియు795/2006

ఉమ్మడి తీర్పు:

రైల్వే క్లైమ్స్ ట్రిబ్యునల్ చట్టం 1987లోని సెక్షన్ 23 ప్రకారం ఈ మూడు అప్పీళ్లు దాఖలయ్యాయి.అప్పీలుదారులు రైల్వే క్లైమ్స్ ట్రిబ్యునల్ (సంక్షిప్తంగా 'ది ట్రిబ్యునల్') సికింద్రాబాద్ బెంచ్ ముందు ఓ.ఏ.ఏ. నెంబర్లు. 254,279 మరియు 320/2003 దాఖలు చేశారు.అప్పీలుదారుల అభ్యర్థనల ప్రకారం.. 02-07-2003న సి.యం.ఏ నెంబరు.587/2006లోని అప్పీలు *దారు భర్త* షేక్ ఫరీద్; సి.యం.ఏ.నెంబరు.572/2006లోని ఒకటో అప్పీలు దారుని భర్త షేక్ చున్ను, మరియు సి.యం.ఏ.నెంబరు.795/2006లోని ఒకటో అప్పీలుదారుని భర్త కుమారస్వామి కలిపి వరంగల్ లోని బ్రిడ్జి కింద ఉన్న రోడ్డు పైన ఆటోరిక్షాలో ప్రయాణిస్తున్నారు. ఆ సమయంలో గోల్కొండ ఎక్స్ ప్రెస్, ట్రెయన్ నెంబరు.7201 ఇంజన్ బ్రిడ్జి పై నుంచి కిందపడడంతో ఆటోరిక్షా మరియు పైన పేర్కొన్న అందులోని ముగ్గురు వ్యక్తులు ట్రెయన్ ఇంజన్ కింద నలిగిపోయి అక్కడికక్కడే మరణించారు.అప్పీలుదారులు ఇంకా వివరిస్తూ, రైల్వే పరిపాలన నిర్లక్ష్యం వల్లనే మృతులు మరణించడం జరిగిందని అందువల్ల నష్టపరిహారం కోరుతున్నాంటూ వివరించారు.

క్లెయిముల విచారనర్హతల గురించి ప్రతివాది- రైల్వే అభ్యంతరాలను వ్యక్తం చేశాయి.రైలులో ఉన్న ప్రయాణికులు గాయాలపాలైనా, లేక ప్రమాదంలో

మరణించినా, లేక ఆకస్మిక ఘటన సంభవించినా, క్లైయిములకు నిర్ధారించడానికి ట్రిబ్యునల్ కు సర్వాధికారాలు ఉన్నాయని మరియు మృతులు ప్రయాణికులు కానందున క్లైయిమ్ పిటిషన్లు చట్ట యోగ్యత కలిగిలేవంటూ కోర్టుకు నివేదించింది. ట్రిబ్యునల్ సదరు అభ్యంతరాలను ఆమోదిస్తూ క్లైయిమ్ పిటిషనలను కొట్టివేసింది.అందువల్లనే ఈ మూడు మిస్లేనియస్ అప్పీళ్లు.

అప్పీలుదారుల తరపున విద్యావంతులైన న్యాయవాదులు శ్రీ చలపతి రావు మరియు శ్రీ నారాయణ్ లక్ష్మణ్ రావు మరియు ప్రతివాది తరపున విద్యావంతుడైన న్యాయవాది శ్రీ బి.హెచ్.ఆర్ చౌదరి వాదనలను విన్నాము.

పైన తెలుపబడిన ముగ్గురు వ్యక్తులూ ట్రెయన్ ఇంజన్ ఆటో రిక్షా పైన పడిన కారణంగా మరణించారన్న వాస్తవాన్ని ఖండించలేదు. రైల్వే పరిపాలన శాఖ బలి అయిన బాధితుల పట్టికను తయారు చేసింది.పైన పేర్కొన్న ముగ్గురు వ్యక్తుల పేర్లు చేర్చబడ్డాయి.వారి వారసులకు ఒక్కొక్కరికి లక్ష రూపాయలు ఎక్స్ గ్రేషియా చెల్లించారు.

రైల్వే చట్టం 1890 (సంక్షిప్తంగా 'చట్టం') లోని సెక్షన్లు 124 మరియు 124-ఎలను ఆధారంగా చేసుకుని ట్రిబ్యునల్ ముందు క్లైయిమ్ లు దాఖలయ్యాయి. పైన పేర్కొన్నబడిన రెండు నిబంధనలను పరిశీలించగా ప్రమాద బాధితులు లేక ఆకస్మిక ఘటన రైల్వేలపై ఎలాంటి అజాగ్రత్త లేనప్పటికి బాధితులకు నష్టపరిహారం చెల్లించాల్సిన బాధ్యత ఉందని విశదమవుతోంది.ఏదేమైనా, ఆ నిబంధనల ప్రకారం ట్రెయన్ లోని ప్రయాణికులు, మరియు వారు గాయపడినా, మరియు వాళ్లు గనుక మరణిస్తే వారి తరపు వారసులకు మాత్రమే పరిమితం చేయబడడమే కాకుండా అంత వరకే నిర్ధేశించబడింది. ఇతరత్రా చెప్పాలంటే, ప్రయాణి కేతరులు లేక వాళ్లపైన ఆధారపడ్డ

వాళ్లు, ప్రమాదవశాత్తు గాయాలపాలైనా, మరణించినా, ట్రెయన్ కు గాని అందులోని భాగం గాని, వాటి ప్రమేయం ఉంటే వాళ్ల క్లెయిమ్ నిర్ధారించే అంశం ట్రిబ్యునల్ పరిధిలోకి రాదు.ట్రిబ్యునల్ సంబంధిత నిబంధనలను పరిశీలించి సరైన నిర్ణయానికి రావడం జరిగింది.

అప్పీలుదారులకు ఎటువంటి ప్రత్యుపాయమేమీ లేదని కాదు.చట్టంలోని సెక్షన్లు 124 మరియు 124-ఎలో రైల్వే పరిపాలన పాత్ర మితంగానే ఉంది. ఆ నిబంధనల పరిధిలో ఉన్న కేసులు మాత్రమే ట్రిబ్యునల్ పరిష్కరించాల్సిన అవసరం ఉంది.ఒకవేళ అప్పీలుదారులు ఇతరత్రా రైల్వేల నిర్లక్ష్యం ధోరణి లేక క్రమరహిత పాత్ర ఉన్నట్లుగా భావించిన పక్షంలో, వాళ్లు తప్పని సరిగా దావాలు దాఖలు పర్చవచ్చు లేక శాసనపరమైన ఇతరమైన ఏ పద్ధతులలోనైనా సంబంధిత విషయం పైన ప్రొసీడింగులు దాఖలు చేయవచ్చు.

ఈ న్యాయస్థానం అభిప్రాయం ప్రకారం, ట్రిబ్యునల్ వాదనలను కొట్టివేయడానికి బదులుగా, యోగ్యతపై తిరిగి ఇవ్వాలి, ఆ విధంగా చేసి ఉంటే అప్పీలుదారులకు సంబంధిత న్యాయస్థానంలో ప్రత్యుపాయాలకు అవకాశం ఉండేది. ఇప్పటికయినా, నిర్ధేశించిన గడువుకు మినహాయింపునిస్తూ మరియు ట్రిబ్యునల్ లోను ఈ కోర్టు ముందు ప్రొసీడింగులు పెండింగులో ఉన్నప్పటి గడువు కలుపుని ఆ సదుపాయం కల్పించడం జరుగుతోంది.

అప్పీలుదారులకు తమ ప్రత్యుపాయాలను కొనసాగించేందుకు సివిల్ కోర్టు ముందు లేదా మరేదైనా ఫోరమ్ ముందు వీలు కల్పిస్తూ ఈ అప్పీళ్లను కొట్టివేయడమైనది.ఒకవేళ ఈ నాటి నుంచి మూడు మాసముల లోపల దావాలు గాని ఇతర సముచితమైన ప్రొసీడింగులు గాని దాఖలు చేసినట్లయితే సంబంధిత కోర్టు, లేక ఫోరమ్ వాటిని గడువు తీరక ముందే దాఖలయినట్లుగా భావించి స్వీకరించాల్సిందిగా

తీర్పు చేయడమైనది. ఖర్చులకు సంబంధించి ఎటువంటి ఉత్తర్వులు లేవు..

ఎల్.నరసింహ రెడ్డి, న్యాయమూర్తి

*తేదీ. 07-*
*10-2009.*